తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 28 -04-2025






# కదం తొక్కుతూ.. ఎల్కతుర్తి వైపు

## రజతోత్సవ సభకు కదిలిన గులాబీ దండు

## ప్రతి డివిజన్‌లో గులాబీ జెండాను ఎగరేసిన నేతలు

## సొంత వాహనాలతో స్వచ్ఛందంగా తరలిన జనం

హైదరాబాద్, బహిరంగ సభలు, సమావేశాలకు బీఆర్ఎస్ పెట్టింది పేరు.. సందర్భం ఏదైనా ప్రాంగణ వేదిక కిక్కిరిసిపోవాల్సిందే.. ఎటూ చూసినా గులాబీ మాయం కావాల్సిందే.. సబ్బండ వర్గాలు గులాబీ జపం చేయాల్సిందే.. గత సభలు మాదిరిగానే ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వైపే గ్రేటర్ జనం చూపులు సాగాయి.. రోజంతా రజతోత్సవ వేడుకపై విస్తృత చర్చ జరిగింది. నగరమంతా పండుగ వాతావరణం సంతరించుకున్నది.

2లో



# సైబర్ వలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

**రూ. 56 లక్షలు బురిడీ కొట్టించిన చీటర్స్**

సైబర్ నేరగాళ్లు రోజుకో రకంగా మోసానికి తెగబడుతున్నారు. ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి స్టాక్స్ ట్రేడింగ్ చేస్తే లాభాలొస్తాయంటూ నమ్మించి రూ. 56.12 లక్షలు సైబర్ దోపిడీకి పాల్పడ్డారు. రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసుకు సంబంధించిన వివరాలు .. సైనిక్‌పురికి చెందిన ఐటీ ఉద్యోగి. ఈ ఏడాది మార్చి నెలలో ఏ5 అస్క్ ఎక్సుక్లూజివ్ ఇన్వెస్టర్స్ అండ్ 1-1వీ1 వీఐపీ గ్రూప్ ఎక్స్‌చేంజింగ్ అండ్ ప్రమోటింగ్ ట్రేడింగ్ అనే వాట్సాప్ గ్రూప్‌లో నంబర్‌ను యాడ్ చేశారు. అందులో ఉన్న వాళ్లు ఫలానా స్టాక్స్ ఈ రోజు చాలా ట్రెండింగ్‌లో ఉంటాయి, ఐపీఓలు ఇలా వివిధ రకాల స్టాక్స్ గూర్చి చర్చించుకుంటారు. దీంతో బాధితుడు మీరు చేసే ట్రేడింగ్ గూర్చి తెలుసుకోవాలని ఉందంటూ గ్రూప్ అడ్మిన్‌ను అడగడంతో మీకు ట్రేడింగ్ యాప్‌లో అకౌంట్ ఉందా అంటూ అడిగారు, లేదనగానే ముందుకు అస్క్ మిన్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి అందు లో హెచ్ఎన్‌డబ్ల్యూ(హై నెట్ వర్త్) అకౌంట్‌ను ఓపెన్ చేసుకోవాలంటూ సూచిండంతో అడ్మిన్ సూచనలను ఫాలో అయ్యాడు. ట్రేడింగ్‌పై బాధితుడు పెట్టుబడి పెట్టడంతో అందులో లాభాలొచ్చాయి. ఇ లా దఫ దఫాలుగా బాధితుడు రూ. 56 లక్షల వరకు పెట్టుబడి పెట్టా డు. ఈ రోజే నిబంధనలు మారాయంటూ నిర్వాహకులు చెప్పడం తో యాప్‌పై అనుమానం వచ్చి రాచకొండ సైబర్‌క్రైమ్‌పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.



## బంజారాహిల్స్‌లో 1.5 కేజీల గంజాయి స్వాధీనం

బంజారాహిల్స్, ఏప్రిల్ 27 : అడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు గంజాయి విక్రయిస్తున్న యువకుడిని బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెం 10లోని ఉదయ్‌నగర్‌లో నివాసం ఉంటున్న బి.రఘు(25) సమీపంలోని స్టార్ ఆస్పత్రిలో కార్డియాలజీ ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుంటాడు. ఇటీవల రఘుకు మహారాష్ట్రలోని బీడ్ జిల్లాకు చెందిన షేక్ అమ్జాద్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. తాను గంజాయి తీసుకువచ్చి ఇస్తానని, దాన్ని కస్టమర్లకు అమ్మితే భారీగా లాభాలు వస్తాయని అమ్జాద్ చెప్పడంతో గత కొంతకాలంగా రఘు గంజాయి విక్రయిస్తున్నాడు. బంజారాహిల్స్ రోడ్ నెం 13లోని శ్మశానవాటిక, అంబేద్కర్ నగర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న హెచ్ న్యూ విభాగం సిబ్బంది, బంజారాహిల్స్ పోలీసులు నిఘా పెట్టారు. నిందితుడు శ్మశానవాటికలోకి రాగానే అతడిని అదుపులోకి తీసుకుని తనిఖీ నిర్వహించగా బ్యాగులో 1.5 కేజీల గంజాయి లభ్యమయింది. అదుపులోకి తీసుకుని విచారించగా తాను అమ్జాద్ వద్ద నుంచి గంజాయి కొని చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి అమ్ముతున్నానని, రూ.250 నుంచి రూ. 300 చొప్పున విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. ఈ మేరకు నిందితుడు రఘు వద్దనుంచి 1.5 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు రఘుతో పాటు షేక్ అమ్జద్ మీద ఎన్డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. నిందితుడు రఘును అరస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## పాక్‌కు నలుగురు తరలింపు

**పోలీసుల అదుపులో మరో యువకుడు**

పహల్గాం ఉగ్రదాడి తర్వాత హైదరాబాద్‌లో పాకిస్థానీయులు ఉండకూడదంటూ కేంద్రం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో పోలీసులు పాకిస్థానీయుల వివరాలపై ఆరా తీస్తున్నారు. పాకిస్థాన్ నుంచి షార్ట్‌టర్మ్ వీసాపై నగరానికి వచ్చిన పౌరులు నలుగురు ఉన్నారు. వీరిలో ఒకరు శనివారం వెళ్లిపోగా ఆదివారం మరో ముగ్గురు కూడా వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. సిటీ పోలీసులు నోటీసులు జారీ చేయడంతో వారంతా వేర్వేరుగా విమానంలో దుబాయ్‌కు వెళ్లి నట్లుతెలుస్తోంది. షార్ట్ టర్మ్ వీసా ఉన్నవారు ఆదివారం లోపు వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో షార్ట్ టర్మ్ వీసాపై వచ్చిన వారిలో ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి ఉన్నారు. వీరిలో ఓ చిన్నారితో వచ్చిన మహిళ, మరో మహిళ ఆదివారం వెళ్లిపోగా పురుషుడు శనివారం శంషాబాద్ నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు పేర్కొన్నారు. లాంగ్ టర్మ్ వీసాలున్న 11 మంది విషయంలో కేంద్రం నుంచి ఎలాంటి స్పష్టత రాకపోవడంతో వారికి నోటీసులు జారీ చేయలేదని వారు తెలిపారు. ఈ క్రమంలో వివిధ రకాల వీసాలపై నగరంలో ఉన్న 208 మంది విరాలపై ఆరా తీయగా తెరపైకి వచ్చిన మరో అంశం హైదరాబాద్ డిటెన్షన్ సెంటర్‌లో బందీగా ఉన్న మహ్మద్ ఉస్మాన్ ఇక్రమ్ అలియాస్ మహ్మద్ అబ్బాస్ ఇక్రమ్ వ్యవహారం కీలకంగా మారింది. పాకిస్థాన్‌కు చెందిన ఇక్రమ్ విషయంలో ఖైదీలుగా ఉన్నా, కేసులు విచారణలో ఉండి పోలీసుల అదుపులో ఉన్నప్పటికీ వారిని వెనక్కు పంపడానికి కేంద్రం అనుమతి లేదని పోలీసులు తెలిపారు. సిటీసైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో డిపోర్టేషన్ సెంటర్‌లో ఇక్రమ్ ఉన్న కారణంగా అతనిని ఇప్పట్లో పాకిస్థాన్‌కు పంపాలా వద్దా అనే విషయంపై క్లారిటీ రావలసి ఉందని సీసీఎస్ పోలీసులు చెప్పారు.

# కదం తొక్కుతూ.. ఎల్కతుర్తి వైపు





గ్రేటర్‌లోని నలుమూలల నుంచి టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు స్వచ్ఛందంగా వరంగల్ సభకు చేరుకున్నారు. ప్రత్యేక వాహనాలను సమకూర్చుకుని గులాబీ జెండాలు, కండువాలు, టోపీలు ధరించి వినూత్న రీతిలో కదిలారు. ఆయా నియోజకవర్గ బాధ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు కార్యకర్తలతో కలిసి సభకు తరలివెళ్లారు. ఈ సభకు అన్నివర్గాల ప్రజానీకం తండోపతండాలుగా తరలివెళ్లింది. సైకిల్ నుంచి బస్సుల దాకా ర్యాలీలుగా వెళ్లారు. ఈ సందర్భంగా జై తెలంగాణ నినాదాలతో ప్రధాన రహదారులన్నీ హోరెత్తాయి. 25 ఏండ్ల బీఆర్ఎస్ పండుగను సబ్బండ వర్గాలు ఘనంగా నిర్వహించారు. ఉదయమే డివిజన్ల వారీగా గులాబీ జెండాను ఎగరవేసి సభకు వెళ్లారు. అంబర్‌పేట అలీ కేఫ్ వద్ద మాజీ మంత్రి మహమూద్ అలీ, కాచిగూడ లింగంపల్లి చౌరస్తాలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బోయిన్‌పల్లి నుంచి ఎమ్మెల్యే మల్లారెడ్డి, బోరబండ నుంచి మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, సోమాజిగూడ నుంచి ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, జూబ్లీహిల్స్ నుంచి మాగంటి గోపీనాథ్, మూసాపేట నుంచి మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, హయత్‌నగర్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, బడంగ్‌పేట నుంచి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మల్కాజిగిరి నుంచి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, జవహర్‌నగర్ నుంచి మాజీ మేయర్ మేకల కావ్య, ముషీరాబాద్ నుంచి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, కుత్బుల్లాపూర్ నుంచి ఎమ్మెల్యే వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మెట్టుగూడ నుంచి ఎమ్మెల్యే పద్మారావు, ఏఎస్‌రావు నగర్ నుంచి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శ్రేణులతో కలిసి సభకు వెళ్లారు. గ్రేటర్ నుంచి దాదాపు లక్షలాది మంది సభకు తరలివెళ్లి గ్రేటర్ గులాబీ సత్తాను చాటారు. కేసీఆర్ ఉపన్యాసం వినేందుకు టీవీల ముందుకు ఇంటిల్లిపాది పెద్దకొడుకు కేసీఆర్ అంటూ.. అవ్వా తాతల ఆనందం సిటీబ్యూరో: బీఆర్ఎస్ 25 ఏండ్ల పండుగను గ్రేటర్ ప్రజలు ఇంటిల్లిపాదిగా జరుపుకొన్నారు. ఎల్కతుర్తిలో నిర్వహించిన రజతోత్సవ సభకు వెళ్లలేని వాళ్లంతా సామాజిక మాధ్యమాలు, టీవీలకు అతుక్కుపోయారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉపన్యాసం కోసం ఎంతగానో ఎదురుచూశారు. గ్రేటర్ ప్రజలంతా సాయంత్రం ఐదు గంటలకల్లా పనులన్నీ ముగించుకొని టీవీల ముందు కూర్చుకున్నారు. యువత యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో రజతోత్సవ సభను తిలకించారు. కేసీఆర్ వేదిక మీదికి వచ్చి అభివాదం చేస్తున్న తరుణంలో పెద్దకొడుకొచ్చిండని ఇంట్లో ఉండే అవ్వా..తాతలు ఆనందపడ్డారు. కేసీఆర్ మాట్లాడినంతా సేపు ఆసక్తితో తిలకించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రత్యేక్ష ప్రసారం ద్వారా ప్రముఖ టీవీ చానళ్లు, సామాజిక మాధ్యమాల్లో లక్షల్లో వీక్షించారు. బీఆర్ఎస్ పాలనలో గుడిసెలు ఉన్నవారికి డబుల్‌బెడ్రూం ఇండ్లు కట్టించి ఇస్తే నేడు చెరువుల పూడికలు తీయాల్సిన బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చుతున్నారని కేసీఆర్ నోటి వెంట రావడంతో టీవీల ముందు కూర్చున్నవారంతా పదేళ్లపాటు కేసీఆర్ అందించిన సుభిక్ష పాలనను గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ పాలనలో అడవుల రక్షణ కోసం హరితహారం చేపట్టిన తీరుపై నేడు హెచ్‌సీయూ భూముల కోసం పోరాడిన విద్యార్థులు, పర్యావరణ వేత్తలు గుర్తుచేసుకున్నారు. కేసీఆర్ మాట్లాడుతున్న సందర్భంలో ప్రత్యేక్ష ప్రసారం జరుగుతున్నంత సేపు కామెంట్ బాక్స్‌లో 'సీఎం కేసీఆర్, సారే కావాలి, సారే రావాలి, తెలంగాణ విధాత'అంటూ కామెంట్లు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.



# బంధర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలి**

**బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ శివ**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి లోగల పటేల్ కుంట పార్కు దగ్గర బందర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ శివ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూడు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వైద్యుల సూచనల మేరకు తగిన మందులు వాడాలనీ పోషక విలువలున్న ఆహారం తీసుకొని, ప్రతి రోజు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న కాంట్రాక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఇలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్ననీ, తమ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి సరైన సమయంలో వైద్య



పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు సరైన మందులు వాడితే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. డాక్టర్స్ సిబ్బంది వైద్య పరీక్షలు చేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం

**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన బండి రమేష్, వెంకటేశ్వరరావు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరమని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని వివిధ డివిజన్ లకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 17 మంది లబ్ధిదారులకు సుమారు 7లక్షల 20 వేల రూపాయల విలువ గల చెక్కులను కూకట్ పల్లి భాగ్యనగర్ కాలనీ లోని జీవీర్ కార్యాలయం వద్ద కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గోవింద్ గౌడ్, వాసు, మల్లేష్ యాదవ్, రాజు యాదవ్, రమణ, నరేందర్, బండి సుధ, జ్యోతి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇరుగు పొరుగు గొడవ.. మృతి చెందిన వ్యక్తి

**యాచారం, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** ఇరుగుపొరుగు వారి తగువులాటలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు. మృతుని భార్య మేడిపల్లి స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం గునుగల్ కు చెందిన మేడిపల్లి స్వాతి భర్త వెంకటేష్ (35), ఇరుగు పొరుగు వారు ఇంటి ముందున్న యుజుడి విషయంలో గొడవ పడ్డారు. గొడవ క్రమంలో ఇరుగు పొరుగు వారైన ప్రశాంత్, పవన్, యాదమ్మ.. వెంకటేష్ ను ఛాతి భాగంలో కొట్టారని వెంకటేష్ భార్య స్వాతి, వెంకటేష్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఇంతలోనే చాతి పై దెబ్బలు తగలడంతో భరించలేని వెంకటేష్ ను చికిత్స నిమిత్తమై లిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డ్యూటీ డాక్టర్లు నిర్ధారించారని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేశారు.



# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మళ్లీ బిఆర్ఎస్ పాలన

**మండల బిఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి పాశ్ఛ భాష**

**రజతోత్సవ మహాసభలకు తరలిన గులాబీ శ్రేణులు**

**యాచారం, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో దేశానికే తలమానికంగా ఉండేలా సబ్బండవర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం మాజీ సీఎం కేసీఆర్ విశేషంగా కృషి చేశారని మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష అన్నారు. ఆదివారం వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ మహాసభల నేపథ్యంలో మేడిపల్లిలో భాష బిఆర్ఎస్ జండాను ఎగరేసి అనంతరం టిఆర్ఎస్ శ్రేణులు రజతోత్సవ మహాసభలకు బయలుదేరారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్వరాష్ట్ర సాధన లక్ష్యంగా నాటి తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2021 ఏప్రిల్ 27న బిఆర్ఎస్ ను ఏర్పాటుచేసి ఉద్యమ ప్రస్థానంలో కేసీఆర్ ఎన్నో మైలురాళ్లను అధిగమించారన్నారు. ఆరు గ్యారంటీల హామీలతో ప్రజల్ని నమ్మబలికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయకపోగా హామీల పేరుతో ప్రజల్ని మోసం చేసిందన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ కెసిఆర్ సీఎం కానున్నారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గత పది ఏళ్లలో కెసిఆర్ పాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉందని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మళ్లీ టిఆర్ఎస్ పాలన రానుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిగురింత శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, నాయకులు మొరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ.. అమరవీరులకు శ్రద్ధాంజలి.

**కల్హేర్. 27. ఏప్రిల్ టప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో ని కల్హే ర్ లో ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తూ నిరసన వ్యక్తం చేసుకోవత్తులను పట్టుకొని . కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో వీర మరణం పొందిన వారికి నివాళులు. అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.. భిన్నత్వంలో ఏకత్వం గా ఉండే భారతీయులకు విడదీయాలని చూస్తున్న ఆ తంత్రీయ శక్తులకు తగిన బుద్ధి చెప్పాలని . దేశ ప్రధానమంత్రి మరియు హోం మంత్రి ఎక్కడున్నావ్ ఉగ్రవాదులకు చీల్చి జెండాలని పిలుపునిచ్చారు. కాశ్మీర్ లోయలో శాంతి వాతావరణం నెలకొల్పాలని దేశంలో కూడా శాంతి వాతావరణంతో అందరూ కలిసి ఉండేటట్టు చూడాలని భగవంతుని కోరుతున్నారు. కొవ్వొత్తు ర్యాలీలో. సంఘీభావంగా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూ రుగుల పోచయ్య. పాల్గొన్నారు.దారం




చంద్రమోహన్. దాచా రమేష్. బాచా శ్రీనివాస్. కృష్ణాపూర్ కృష్ణ. ఆర్య వైశ్యులు సభ్యులు మరియు. గుమ్మడి రఘువీర్ అభిమానులు. తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

# 25 ఏళ్ల తర్వాత అపూర్వ కలయిక

**- ఘనంగా సిల్వర్ జూబ్లీ జరుపుకున్న పూర్వ విద్యార్థులు**

**చేవెళ్ల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని బర్కల రామ్ రెడ్డి ఫామ్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల (సిల్వర్ జూబ్లీ) తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి ఒకరికి ఒకరు పరిచయం చేసుకుంటూ గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కలయికతో విద్యార్థులలో ప్రేమాభిమానాలు మరింతగా పెరిగాయి. యోగక్షేమలను ఒకరికొకరు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని మునుముందు ఎన్నో జరుపుకోవాలని అందరూ సంతోషంగా ఉండాలని విద్యార్థులు కోరుకున్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా పరస్పర సహాయ సహకారాలు చేసుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు. ఉపాధ్యాయులు కృష్ణయ్య, మాణిక్యం మోహన్ రావు నరసింహారావు సద్దట్ అలీలను



విద్యార్థులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేష్, విజయ్ కుమార్, నరేందర్, మంజూరు, అస్లాం, రమేష్, యాకూబ్ షాహిద్ శ్రీదేవి సుభద్ర జ్యోతి శశికళ సువర్ణ, అరుణ, అమృత, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## రజతోత్సవ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

**యాచారం, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** వరంగల్లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల మహాసభల నేపథ్యంలో అయ్యవారిగూడెం గ్రామంలో ఆ నాయకులు మొదట టిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం టిఆర్ఎస్ శ్రేణులు వరంగల్ రజతోత్సవ మహాసభలకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అనంతరం మండల నాయకులు మండలి గోపాల్ మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు కావడంతో రజతోత్సవ మహాసభలను నిర్వహిస్తుందన్నారు. హామీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో కల్లబొల్లి మాటలతో ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. ప్రజా సంక్షేమానికి అనుగుణంగా రానున్న రోజుల్లో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రానుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి సభవతత్ లక్ష్మణ్, కిషన్ నాయక్, వినోద్ తదితరులు రజతోత్సవ మహాసభలకు బయలు దేరిన వారిలో ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

**యాచారం, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. ఆదివారం రాగన్నగూడలో సిపిఎం నాయకులు సమావేశం నిర్వహించారు. ముందు ఉగ్రవాదుల చేతుల్లో బలైన ప్రజలకు నివాళులర్పించారు. అనంతరం పగడాల యాదయ్య మాట్లాడారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మర్చి కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఉగ్రదాడులను పసిగట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. దేశంలో ఇంటలిజెన్స్ వ్యవస్థ ఉన్నా ఉగ్రవాద చర్యలను పసిగట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి ఉచితాల పేరుతోటి ఊదరగొట్టి రేవంత్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా మరిచిందని అన్నారు. ఇప్పటికి రైతు భరోసా ఎక్కడ అందలేదని అర్హులైన వారికి రేషన్ కార్డులు, వృద్ధాప్య పింఛన్లు ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ప్రజా సమస్యలపై సిపిఎం శ్రేణులు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ కార్యదర్శి డి కిషన్ మున్సిపల్ కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ, జే ఆశీర్వాదం, కే అరుణ్ కుమార్, కే వెంకట కృష్ణ, ఐ భాస్కర్, బి మాల్యాద్రి, బి శంకరయ్య, ఐ కృష్ణ పాల్గొన్నారు



# అగ్ని ప్రమాదంలో దగ్ధమైన గుడిసెలకు తక్షణ సహాయం లక్ష రూపాయలు ప్రకటించాలి

### గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇండ్లు నిర్మించి ఇవ్వాలి.

### విద్యుత్ మంచినీటి సౌకర్యం కల్పించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** అబ్దుల్లాపూర్‌మెట్టు మండలం పరిధిలోని కుంట్లూరు రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ 3 భూదాన్ భూమిలో జరిగిన ఘోరమైన అగ్నిప్రమాదంలో గుడిసెలు కోల్పోయిన వారికి తక్షణ సహాయం క్రింద లక్ష రూపాయలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెంట్ రెవెన్యూ పరిధిలోని కుంట్లూరు వద్ద గల రావినారాయణ రెడ్డి కాలనీలో జరిగిన అగ్ని ప్రమాద స్థలాన్ని సాంబశివరావు పరిశీలించి బాధిత కుటుంబాలను ఓదార్చారు. ఈ ఘోర అగ్నిప్రమాదంలో దాదాపు 300ల వరకు గుడిసెలు దగ్ధమయ్యాయని, 74 గ్యాస్ సిలెండర్స్ పేలడం వలన ప్రమాద తీవ్ర ఎక్కువైందని అన్నారు. గుడిసెలు వేసుకున్న వారందరూ కష్టజీవులని ఇండ్లలలో పనిచేసేవారు ఆటోలు నడిపేవారని పేర్కొన్నారు. భూ మాఫీయా నుండి ఈ భూమిని రక్షించి పేదలు బడుగు బలహీనవర్గాల ప్రజలు కమ్యూనిస్టు పార్టీ నీడన రాష్ట్రంలోని వేరువేరు ప్రాంతాల నుండి వచ్చి గుడిసెలు వేసుకున్నారని ఇప్పుడు ఆ గుడిసెలు కాలి పోవడం వలన వీధిన పడ్డారని అన్నారు. జిల్లా కలెక్టర్ రెవెన్యూ పోలీస్ అధికారులు పరిశీలించారని కలెక్టర్ తక్షణ సహాయం క్రింద ఆరున్నర వేలు ఇస్తామన్నారని ఇంకా ప్రభుత్వంతో ఇంకా కొంత ఇప్పిస్తామని చెప్పారన్నారు. ఈ డబ్బు ఏమాత్రం సరిపోదని ఆపదలో వున్న వారిని ఆదుకోవాల్సిన కర్తవ్యం ప్రభుత్వంపైన ఉన్నదని వారు పేర్కొన్నారు. పార్టీ ప్రతినిధి బృందాన్ని ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకవెళ్ళి పూర్తి నష్టపరిహారం ఇప్పిస్తానని అన్నారు. ఈ భూమిని భూమాఫీయాలు కొట్టేయకుండా పార్టీ అడ్డుకున్నదని, కేసు కోర్టులో ఉన్నదని ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరించాలని తెలిపారు. ఇక్కడ కరెంట్, మంచినీటి వసతి లేదని రోహిణ్యాలకు సైతం మంచినీరు ఇస్తున్నామని, మన రాష్ట్ర ప్రజలకు ఇవ్వకుండా ఉండటం దురదృష్టకరమని ప్రభుత్వ మానవీయకోణంలో ఆలోచించాలని అన్నారు. ఇక్కడ దాదాపు 100 ఎకరాలలో 8 వేల మంది గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని వారందరికి పట్టాలు ఇచ్చి మౌళిక వసతులు కల్పించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటీ నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, కృష్ణ ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరి సింగ్ నాయక్, సైదులు, వంశవర్ధన్ రెడ్డి, మధు, కేతరాజు నరసింహ, ప్రసాద్, శ్రీదేవి వేణు, సక్రు, నిరంజన్, అరుణ్ పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ఓరుగల్లులో పోరుగర్జనకు తరలిన వెల్దుర్తి బిఆర్ఎస్ శ్రేణులు

**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 27 :** వెల్దుర్తి మండల కేంద్రం నుండి బిఆర్ఎస్ రజోత్సవ సభకు తరలి వెళ్తున్నా నాయకులు కార్యకర్తలు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. గత పదేళ్ల కాలంలో కెసిఆర్ చేపట్టిన కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ, పరిపాలన సౌలభ్యం కోసం కెసిఆర్ ఎన్నో కార్యక్రమాలు చేశారని గుర్తు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కెసిఆర్ రజోత్సవ సభకు జిల్లా నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## బి ఆర్ ఎస్ బాహుబలి సభకు భారీగా తరలిన గులాబీ దండు

### పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ ఎం ఎల్ ఏ క్రాంతి కిరణ్

**అల్లాదుర్గం ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** అల్లాదుర్గం.. వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు అల్లాదుర్గం మండలం నుండి వందలాదిమంది బిఆర్ఎస్ కార్యకర్తలు, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం అల్లాదుర్గం ఐబి చౌరస్తాలో గులాబీ జెండా ఎగరవేసి ర్యాలీతో సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభతో కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని ఈ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు ఆగ్రహం గా ఉన్నారని, అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లె గడ్డ నరసింహులు, మండల ఉపాధ్యక్షులు సాయికుమార్, పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, నాయకులు అంజి యాదవ్, రామ గౌడ్, సుభాష్, శివరాం దశరథ్, రవి, మోహన్ రాథోడ్, నరసప్ప, మహిపాల్ రెడ్డి, రవీందర్ బాల్ రాజ్, మురళి నర్సింలు, మొగులయ్య యాదయ్య తదితరులున్నారు.



## ఉజలంపాడ్ లో శ్రీ అఖండ హరినామ సప్త ముగింపు కార్యక్రమం

**సిర్గాపూర్ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా** సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజలంపాడ్, చాప్టా శివారులోని శ్రీ సీమ హనుమాన్ మందిరం వార్షికోత్సవ శ్రీ అఖండ హరినామ సప్త ముగింపు కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం గోపాలకాల కీర్తన మహోత్సవం ఘనంగా జరిగింది. అంతర్గాం గజేంద్ర ఆశ్రమ పీఠాధిపతి శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ చే కాలా కీర్తన సేవా కార్యక్రమం నిర్వహించబడింది. కాల కీర్తన లో భక్తుల ఉద్దేశించి శ్రీకృష్ణుని యొక్క లీల అమృతం ప్రవచనం చెప్పడం జరిగింది. సాంప్రదాయ వారి భజన మండలి ఆధ్వర్యంలో కాలా కీర్తన మహత్యం పై భక్తి గీతాలను ఆలపిస్తూ వాటి తాత్పర్యాన్ని భక్తులకు వివరించారు. ఈ ఉత్సవం వేడుకకు అశేష ప్రజానీకం తరలిరావడంతో ప్రాంగణం కిక్కిరిసింది. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచ కృషి గ్రామాలు ప్రజలు శ్రీ సీమ హనుమాన్ ధార్మిక ఆధ్యాత్మిక సేవా సదన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాల భద్రత కోసమే సీసీ కెమెరాలు ఏర్పాటు..

**-సీసీ కెమెరాల పర్యవేక్షణలో విద్యాబోధన**

**-ప్రధానోపాధ్యాయులు సాంబయ్య**



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 27:** పాఠశాల ప్రాంగణంలో పిల్లల భద్రత మరియు పాఠశాల భద్రతను పర్యవేక్షించడానికి వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల పరిసరాల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.దీని ద్వారా పాఠశాలకు సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఇవ్వడం జరుగుతుందని, జూన్ నుండి ప్రారంభమయ్యే విద్యా సంవత్సరం నుండి సీసీ కెమెరా పర్యవేక్షణలో విద్యాబోధన చేస్తూ విద్యార్థులు సక్రమంగా ఉండడానికి దోహదపడుతుందన్నారు. మొత్తం ఏడు కెమెరాలు సెట్ చేయడం జరిగిందని, సుమారుగా 40 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**మోస పూరిత హామీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్**

**అమరుల ఆత్మకు శాంతి చేకూరాలి**

**జిల్లా పార్టీ, మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి**

**మెదక్ (ప్రజాజ్యోతి ):** బిఅర్ఎస్ పార్టీ రజతోత్సవ సందర్బంగా మెదక్ బిఅర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణంలో పార్టీ జెండాను మెదక్ బిఅర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్. మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, బిఅర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. మెదక్ జిల్లా ప్రజలందరికీ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, ఉద్యమకా రులకు, కార్యకర్తలకు నాయకులకు అందరికీ బిఆర్ఎస్ పార్టీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట సాధన కోసం ఎంతో మంది అమరులు అయ్యారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత రథసారధి కేసీఆర్ బిఆర్ఎస్ స్థాపించారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది అన్నారు. రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమైంది, 10 ఏళ్లలో బిఆర్ఎస్ ఎన్నో సమస్యలను పరిష్కరించింది. ప్రజల గుండెల్లో బిఆర్ఎస్ నిలిచిపోయిందన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలబెట్టారన్నారు.



మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీనీ కబంధ అస్తల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎండగడుతూ బిఅర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్లు కృష్ణ గౌడ్,లింగారెడ్డి జుబేర్, మాజీ కౌన్సిలర్లు జయరాజ్, ఆరోగ్య శ్రీనివాస్, చంద్రకళ రవి,నాయకులు అంజా గౌడ్,కిష్టయ్య,మోచి. కిషన్, సాదిక్ అలీ, శంకర్, మధు, శ్రీకాంత్, సంతోష్, నరేష్, గోపాల్, గోపాలకృష్ణ,లక్ష్మణ్, శ్రీనివాస్ గట్టేష్, ఫాజిల్, ఇస్మాయిల్, అమీర్, దశరథం అరుణ్ లడ్డు రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వాన్ని కబలిస్తున్నది కాంగ్రెస్

**-వరంగల్ సభకు తరలి వెళ్లిన సందర్భంగా ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్**

**-జోగిపేటలో పార్టీ జెండా ఎగురవేసి నియోజకవర్గం నుండి అనుచరులతో వరంగల్ బయలుదేరిన క్రాంతి**

**అందోలు, (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అస్తిత్వాన్ని, ఆర్థిక పురోగతిని దెబ్బతీస్తూ రాష్ట్రాన్ని తిరోగమన పయణంలో నడిపిస్తుందని బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జోగిపేట నుండి తరలి వెళ్లిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కాంగ్రెస్ పార్టీ తీరును దుయ్యబట్టారు. జోగిపేట లోని ప్రధాన కూడలిలో పార్టీ జెండా ఆవిష్కరించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ దశాబ్దాల పోరాటాల ఫలితంగా కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ సాదించుకోవడం జరిగిందని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడానికి కేసీఆర్ ఆహోరహం తపించారని, ఆ ఫలితంగా దేశంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపగలిగారని గుర్తుచేసారు. ఇందుకు పూర్తి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన కొనసాగుతుందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే పూర్తిస్థాయి ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ పాలన తీరుతో క్షేత్రస్థాయిలో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని అన్నారు.




బిఆర్ఎస్ రజితోత్సవ సభ సందర్భంగా కెసిఆర్ దిశా నిర్దేశం కోసం యావత్తు తెలంగాణ సమాజం ఆశగా ఎదురు చూస్తుందని పేర్కొన్నారు. మన ఆందోల్ నుండి ఆనాటి ప్రత్యేక తెలంగాణ పోరాటంలో ఎంతోమంది ప్రముఖులు కీలక పాత్ర వహించారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ఏర్పడి 25 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా రెట్టించిన ఉత్సాహంతో ఆందోల్ నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో వరంగల్ లో జరుగుతున్న రజితోత్సవ సభకు తరలి వెళుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, క్రాంతి అనుచరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలిన గులాబీ దండు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 27 బీ** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ 25 వసంతాల సిల్వర్ జూబ్లీ మహా బహిరంగ సభకు ఆదివారం మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు అన్ని గ్రామాల నుండి గులాబీ దండు కదిలింది అన్ని గ్రామాలలో గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి తమకు కేటాయించిన వాహనాలలో భారీగా నినాదాలు చేస్తూ బయలుదేరారు కౌడిపల్లి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం ఆవరణలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్ సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారీ కార్యకర్తలతో వాహనాలు తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా ప్రవీణ్ కుమార్ ఎల్లం సంజీవ్ కాంతారావు నాయి కోటి రాజు లింగం సత్తయ్య యువ నాయకులు పోల నవీన్ కుమార్ గుప్తా పోలా నవీన్ కుమార్, సందీప్ కుమార్ రమేష్ ,మాధవరెడ్డి గౌరి రెడ్డి సత్యనారాయణ రెడ్డి సంతోష్ గౌడ్ బ్రహ్మం శ్రీనివాస్ రవి సంగప్ప రుద్రప్ప పురుషోత్త రాజశేఖర్ అనిల్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి రమేష్ నాయక్ జగన్ నాయక్ నవీన్ తదితరులు ఉన్నారు






## చైన్ స్నాచింగ్ కు పాల్పడిన మహిళను రిమాండ్ కు తరలింపు

**కొడంగల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి న్యూస్ :** చైన్ స్నాచింగ్ కు పాల్పడిన మహిళను పట్టుకుని పోలీసులు రిమాండ్ కు తరలించారు, సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై జివి. సత్యనారాయణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన కొడంగల్ ఆర్టీసీ బస్టాండులో టేబుల్ కోడ్ గ్రామానికి చెందిన రాములమ్మ , చంద్రకల్ గ్రామానికి చెందిన నారాయణమ్మ లు మహబూబ్ నగర్ బస్సు ఎక్కుతుండగా చేన్ స్నాచింగ్ కు పరిగి లోని తుంకుల్ గడ్డ నివాసముంటున్న కావాలి అనంతమ్మ అనే మహిళ ఇరువురి మహిళ నుంచి బంగారాన్ని అపహరించదన్నారు, ఆదివారం బస్టాండ్ లో పోలీసులు పహార నిర్వహించగా పోలీసులకు నిందితురాలు పట్టుబడటం తో కొడంగల్ పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా నేరం చేసినట్టు అంగీకరించడంతో ఆమెపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. నిందితురాలిని చంచల్ గూడ జైలుకు తరలించినట్టు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ సభతో ఉచిత ప్రయాణానికి బ్రేక్ !

**-ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకున్న బిఆర్ఎస్**

**-బస్సుల కోసం నిరీక్షిస్తున్నాం ప్రయాణికులు**

**తాండూర్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి** బిఆర్ఎస్ పార్టీ 25 రజతోత్సవ సభ కోసం ప్రజలను తరలించేందుకు ఆర్టీసీ బస్సులను అద్దెకు తీసుకున్నారు. దీంతో వివిధ ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణికులకు బస్సులు అందుబాటులో లేకపోవడంతో గంటల తరబడి బస్ స్టేషన్ లో నిరీక్షణ చేసిన దృశ్యాలు కనిపించాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత ప్రయాణం అందించడంతో అనేక ప్రాంతాలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ఎప్పటి మాదిరిగానే తాండూర్ బస్ స్టేషన్ కు చేరుకున్న ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొక తప్పలేదు. ఆర్టీసీకి చెందిన బస్సులు బిఆర్ఎస్ పార్టీ సభకు వెళ్లడంతో ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళ్ళిందుకు ఇబ్బంది పడ్డట్లు కనిపించింది. ఉచిత ప్రాణంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆర్టీసీ టిఆర్ఎస్ పార్టీ సభకు వెళ్లేందుకు అద్దెకిచ్చిందేమోనని పలువురు చర్చించుకున్నారు.



# త్యాగం మనది రాజ్యం భోగం మరొకరిది

**-వీడు మనోడా.. పగోడా.. గుర్తించాల్సిది పార్టీ పెద్దలు**

**-పార్టీ జెండా ఎత్తని వారు పదవులు పొందారు**

**-రాష్ట్రం కొరకు ప్రాణత్యాగం చేసిన సమాధులను వెక్కిరించకండి**

**-విద్యార్థులు త్యాగాలను మరవకండి.**

**"బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కోదండ కృష్ణ గౌడ్"**



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 27:** దేశ స్వాతంత్ర పోరాటం చేయని వారికి చూడని వారికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు పోరాటం చేసే అవకాశం అదృష్టం మనకు దక్కింది.పోరాటం ఎట్లా ఉంటుంది చూడగలిగాం తెగింపు,ప్రాణాత్యాగం తెగించి పోరాటం ఇవన్నీ చూసే అవకాశం మనతరానికి దక్కింది తెరాస పార్టీ 25 సంవత్సరాల క్రితం పురుడు పోసుకుంది ఈరోజు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు కెసిఆర్ గార్కి ప్రత్యేక శుభాకాంక్షలు నిస్వార్ధంగా ఉద్యమం చేసిన వారికీ పాదాభివందనం.విద్యార్థులు ఎందరో ప్రాణాత్యాగం చేసారు అమరులు అయ్యారు ఎన్నో ఉప ఎన్నికలు ఎన్నో బహిరంగ సభలుఎన్నో అరెస్టులు లాటిఛార్జ్ తిరగని జిల్లా లేదు పోనీ బహిరంగ సభ లేదు ఒక్కో సారి అనిపిస్తది ఏద ఎటిఎంల దగ్గర వాచ్మెటన్ ఉద్యోగం చేసిన సగం సీనియరిటీ అయిపోయేది కానీ సమైక్య ఆంధ్రప్రదేశ్ లో నీళ్ల నిధులు నియామకాల్లో అన్యాయం జరిగింది.. ఎన్నో సందర్భాల్లో రుజువైనది సంసారాలు లెక్క చేయక రోడ్ల పైన పోరాటం చేసాం వారందరికీ మనస్ఫూర్తిగా మొక్కుతున్న అప్పులైనం ఆగా మైనం ఆస్తులు పోగుట్టుకున్నాం భార్య పిల్లలకు అన్యాయం చేసాం కానీ తెలంగాణ పదమే నినాదంగా ముందుకు నడిచాం. ఇదంతా ఒక భాగం. త్యాగం మనది రాజ్య భోగం మరొకరిది ఎందుకు అలా జరిగింది ప్రత్యేక తెలంగాణ కొరకు కొట్లాడని వాడు రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు పదవులు పొందారు మన పోరాట విజయం నిస్వార్థులకు దక్కాలి కానీ స్వార్థపారులకు దక్కాయి మనపోరాటం.మనం చేస్తే జెండా ఎత్తని వాడు పదవులు పొందారు కాంట్రాక్ట్ లు పొందారు తెరాస లో ఉంటేనే తెలంగాణ వస్తుంది అని మనమనుకుంటే తెరాస చాటున ఉంటే పదవులు పైసలు పెద్దరికం ఉంటుందని స్వార్ధ పరులది.ఒక ముచ్చట ఏందంటే రాజకీయాంగాముందలపడనోడు ఎంపీ. ఎమ్మెల్యే గ్రామ స్థాయి పదవులు పొందినోడు పైసలు సంపాదించినోడు పార్టీ నుండి వెళ్లి పోయారు ఇప్పుడు అసలు సిసలు ఉద్యమ కారులు ఉన్నారు ఇంకో ముచ్చట ఏందంటే ఉద్యమకారులను అనగాతొక్కింది ఒడగొట్టింది కూడా వీరే ఇప్పటికయినా కెసిఆర్ కేటీర్ హరీశరావులు నిజం తెలుసు కోవాలి ఇది సగటు ఉద్యమ కారుల గోష మనోడు గుర్తెరిగితే మంచిది ఏది ఏమైనా ఒక ఉద్యమ పార్టీ 25 వసంతాల లోకి అడుగు పెట్టడం సంతోషం తెరాస శ్రేణులకు శుభాకాంక్షలు చివరగాతెలంగాణ రాష్ట్రం కొరకు ప్రాణాత్యాగం చేసిన సమాధులను వెక్కిరించకండి%ఱ% విద్యార్థులు త్యాగాలను మరవకండి ఈరోజు జరిగే సభలో తెరాస గా తిరిగి నామకరణం చేయాలి జై తెలంగాణ జై కెసిఆర్ ఇట్లు.సీనియర్ నాయకుడు కోదండ కృష్ణాగౌడ్.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న ప్రధాన న్యాయమూర్తి

**గద్వాల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం గద్వాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.శ్రీనివాస్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని న్యాయమూర్తికి అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ చరిత్రను అర్చకులు వారికి వివరించారు.కూకట్పల్లి నుండి జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయిన ప్రధాన న్యాయమూర్తి మొదటిసారి దేవాలయానికి రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీధర్ సార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

**మహబూబ్నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఏప్రిల్27 :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఆదివారం నాడు డ్రీ%శీ% ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీధర్ సార్ ఆధ్వర్యంలో

నిర్వహిస్తున్న 12 రోజుల సైన్స్ శిబిరం నాలుగవ రోజు విద్యార్థులకు చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీధర్ మహిపాల్ రెడ్డి మోటివేషన్ పర్సనాలిటీ డెవలప్మెంట్ గురించి వివరించడం జరిగింది విద్యార్థులకు. జీవితంలో సక్సెస్ కావడానికి ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో అలాంటి క్వశ్చన్ అవార్స్ అకాడమిక్ ఎక్సలెన్స్ అనే ప్రశ్నలు ఇవ్వడం జరిగింది విద్యార్థులు చాలా చక్కగా రాయడం జరిగింది. జీవితానికి కావలసిన లక్ష్యాలు ఏమిటి మీరు భవిష్యత్తులో ఎదగడానికి కొన్ని సూచనలు పాటిస్తే మీ జీవితంలో సక్సెస్ కావడానికి వీలుగా ఉంటుంది జీవితంలో సక్సెస్ కావాలంటే ఫులిస్టాప్ ఉండరాదు. అలాంటి జీవితాన్ని ఎంపిక చేసుకొని మీ భవిష్యత్తులో ఉపయోగపడుతుందని సూచించడం జరిగింది. సైన్స్ క్యాంపులో సుమారుగా 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు బైలాజికల్ సైన్స్ శ్రావణి , మల్లప్ప, అనురాధ , శేఖర్, తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## బి ఆర్ ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం. బి ఆర్ ఎస్ పార్టీ

మోమిన్ పేట్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): గ్రామ అధ్యక్షుడు బాబుమియా బి ఆర్ ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మో మిన్ పేట్ మండలం లో నీ ఎనికే పల్లి గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ జండా ఆవిష్కరించిన బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు బాబుమియా అనంతరం వరంగల్ సభకు బయలు దేరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లను నెరవేర్చడం లేదు అని అన్నారు వచ్చే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ గెలుస్తుందని కే సి ఆర్ నాయకత్వం తోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లయ్య కె శ్రీనివాస్ రామ్ రెడ్డి డి రాజు వెంకట్ నజీర్ సిరాజ్ రామయ్య ఎం రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టేకులపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన మురంగపల్లి దేవయ్య



మోమిన్పేట్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి: టేకులపల్లి బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు జెండా ఊపి ప్రారంభించిన మోమిన్ పేట్ మండల %గూాజూ% చైర్మన్ బి విష్ణువర్ధన్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు యువకులు , సీనియర్ నాయకులు పాల్గొన్నారు జై తెలంగాణ జై కేసీఆర్ జై ఆనంద్ అన్న

## వరంగల్ సభకు బయలుదేరిన నాయకులు

అడ్డాకుల. ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఆదివారం అడ్డాకుల మండలంలోని వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. సభకు బయలుదేరేముందు గ్రామాలలోని బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బొలెరో - కారు ఢీ ముగ్గురు మృతి

కొడంగల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి న్యూస్ : బొలెరో కారు ఢీకొని ముగ్గురు మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయం లో కొడంగల్ మండలము చిట్ల పల్లి గేటు సమీపంలో లో చోటు చేసుకుంది. కొడంగల్ ఎస్ ఐ సత్యనారాయణ తెలియపిన వివరాల ప్రకారం పెద్దేముల్ మండలము మంబాపూర్ గ్రామానికి చెందిన వారు హైదరాబాదులో ఉంటున్నారని హైదరాబాద్ కూకట్ పల్లి 6%ష్ట% ఫేస్ కు చెందిన రామారావు (51) పెద్దేముల్ మండలం మాంబపూర్ గ్రామానికి చెందిన శ్రీలత (42) ఆమె చిన్న కూతురు శృతి కలిసి కర్ణాటక రాష్ట్రము లోని గాన్ గా పూర్ కు ఏపీ 39 సి 666 నంబర్ గల కారులో వెళ్లి అక్కడ దేవుడి దర్శనం చేసుకొని తిరిగి వస్తుండగా చిట్లపల్లి గేటు సమీపంలో ప్రమాదం జరిగిందని %ం 08బష్ట% 8215 నంబరు గల బొలెరో వాహనం ఢీ కొనడం తో ముగ్గురు ముందు సీటు లో



కూర్చున్న శ్రీలత అక్కడి అక్కడే మృతి చెందింది.. రామారావు, శృతి ఆసుపత్రి లో చికిత్స పొందుతు మృతి చెందారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు

## బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు



మహబూబ్నగర్ జిల్లా కేంద్రం నుంచి రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



మహబూబ్నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఏప్రిల్27 : మహబూబ్నగర్ జిల్లా కేంద్రం నుంచి భారీ ఎత్తున బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ సభకు తరలి వెళ్లారు జిల్లా కేంద్రంలో మండల కేంద్రాల్లో వివిధ గ్రామాలలో ఆదివారం నాడు బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ నిర్వహించి వరంగల్ బహిరంగ సభకు బయలుదేరారు అనంతరం పలువురు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటయి 25 సంవత్సరాలు పూర్తి కావాల్సి వస్తుందని వారు తెలిపారు. అందుకే జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాల నుంచి వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయడానికి అందరు కలిసికట్టుగా బయలుదేరారని వారు తెలిపారు. పద్మావతి కాలనీలో వార్డు సభ్యులందరూ జెండా ఎగరవేసి కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కార్యదర్శులు రూడవత్ రమేష్ నాయక్. వైస్ చైర్మన్ సద్గురు సేవాలాల్ మహారాజ్ కమిటీ ఈ ఎక్స్ ఎస్ ఎల్ ఎన్ ఎస్ టెంపుల్ బోర్డు నెంబర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ సభకు తరలి వెళ్లిన గులాబీ దండు



-బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల

-ఘనంగా నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి) : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీఅధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, కౌన్సిలర్ రమేష్ రావు, ఖలీల్ పార్టీ శ్రేణులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీగా తరలి వెళ్తున్నామని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. అదేవిధంగా వరంగల్ సభకు వెళ్తున్న పార్టీ శ్రేణులు జాగ్రత్తగా వెళ్లాలని ఆయన సూచించారు. అచ్చంపేటనియోజకవర్గం లోని బల్మూరు వంగూరు మండలాల కెళ్ళి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండాలు ఎగరవేసి వరంగల్ సభకు భారీగా తరలి వెళ్లారు. వరంగల్ సభకు వెళ్లిన వారిలో సర్పంచ్ సంఘాల అధ్యక్షుడు బోడకా నాయక్, కౌన్సిలర్లు రమేష్, కు తు బో ద్దీన్, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు వెళ్లారు



## తాడూర్ మండల ఫోటోగ్రాఫర్ల అధ్యక్షుడిగా సూర్యపాకల బాలు

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** తాడూరు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం తాడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ఫోటో గ్రాఫర్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో నూతన అధ్యక్షుడిగా సూర్య పాకుల బాబు, ఉపాధ్యక్షుడిగా ఎండి.నయీమ్,కార్యదర్శిగా జక్కా మల్లేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు శివ,మొహమ్మద్,రామచందర్,గుమ్మకొండ బాలు, గడ్డం రవి,షబ్బీర్,అంతటి బాలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల వివరాలను తెలపండి

**-ఈ నెల 28 నుండి ఇంటింటి సర్వే**

**-లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న**



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** తెలంగాణ కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఈనెల 28నుండి మేనేల 2 వ తేదీ వరకు మహిళా ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో,గిరిజన తండాల్లో ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల వివరాలను సేకరించనున్నారని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో త్వరలో క్యాన్సర్ రోగులకు కీమో థెరపీ చికిత్సను ప్రారంభించనున్నారని,అందుకు క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ కిమోథెరపి, రేడియోథెరపీ,శస్త్ర చికిత్స చేయించుకున్న వారి వివరాలు మరియు పాలియేటివ్ కేర్ (రోగులకు ఉపశమన సేవలు) అవసరం ఉన్న రోగుల వివరాలు అనగా పక్షవాతం,అనారోగ్యంతో మంచం పై ఉన్న రోగుల వివరాలను సేకరిస్తారు. కావున లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య పరిధిలో గల గ్రామస్తులు సహకరించి సర్వేకు వచ్చిన వైద్య సిబ్బందికి క్యాన్సర్ రోగుల వివరాలు తెలుపాలని ఆమె కోరారు.

## మానవత్వం చాటుకున్న కండక్టర్ రామకోటి



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** అచ్చంపేట ఆర్.టి.సి డిపోలో కండక్టర్గా విధులు నిర్వహిస్తున్న బోడ రామకోటి మానవత్వం చాటు కున్నాడు.అచ్చంపేట నుండి మద్ది మడుగుకు ప్రయాణం చేస్తున్న ప్రయాణికురాలు తన ఫోన్ ను బస్సు లో మరచిపోవడంతో గమనించిన కండక్టర్ బోడ రామకోటి తిరిగి ప్రయాణికురాలికి ఫోన్ ను అప్పగించాడు.ఫోన్ అప్పగించి మానవత్వాన్ని చాటుకున్న కండక్టర్ ను ప్రయాణికులు అభినందించారు.

# గులాబీ జెండా ఎత్తి..ఎల్కతుర్తి బాట పట్టి



**- జగదేవపూర్ మండలం నుండి భారీగా తరలిన బిఆర్ఎస్ నేతలు**

**జగదేవపూర్: ఏప్రిల్27(ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు జగదేవపూర్ మండలంలో అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నేతలు బస్సులో ఎల్కతుర్తికి బయలు దేరారు. తిగుల్, పీర్లపల్లి, జగదేవపూర్, మునిగడప, తిమ్మాపూర్, అలిరాజ్ పేట, చాట్లపల్లి, ధర్మారం, వట్టిపల్లి, బస్వాపూర్ తదితర గ్రామాల్లో ఉదయం బిఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు యాదవరెడ్డి, నరేష్, దర్గయ్య, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, కవిత, సుధాకర్ రెడ్డి, భూమయ్య, ఎల్లయ్య, చంద్రశేఖర్, రాజు, బాలకిసాన్, సంతోష్ రెడ్డి, ఎల్లేష్, మహేందర్ గౌడ్, మహేందర్, మల్లేశం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థానానికి ఎదగాలి

**-విశ్రాంత డి జి పి పుట్టపాగా రవీంద్రనాథ్**



**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** చదువు తో విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని విశ్రాంత డీజీపీ డాక్టర్.పుట్టపాగా రవీంద్రనాథ్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రం లోని సింగల్ విండో కార్యాలయంలో ఐక్యత సమాజ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు కు సన్మానం చేసారు.జిల్లాలోని ఇంటర్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులుకు పుట్టపాగా మహేంద్రనాథ్ స్మారక విద్యా పురస్కారాలు అందజేశారు.మెమంటో శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్.పుట్టపాగా రవీంద్ర నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి పేద విద్యార్థులు మంచి ర్యాంకులు పొందడం అభినందనీయమన్నారు.తన తండ్రి మహేంద్రనాథ్ విద్యకు ప్రాముఖ్యత ఇచ్చే వారన్నారు.ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ,ఐక్యత సమాజ సంస్థ ప్రతినిధులు కళ్యాణం నర్సిహ్మా,భగవేణి నర్సింహులు, బాలరాజు, డా.రాఘవులు, న్యాయవాది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హొటళ్ళలో తినేవారు జాగ్రత్తగా ఉండాలి

**-నిబంధనలు పాటించని హొటళ్ళను సీజ్ చేస్తాం**

**-ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** హొటళ్లలో తినేవారు జాగ్రత్తగా ఉండాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్ అన్నారు.నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని పరివార్ ధాభలో ఓ వ్యక్తి బోటి కూర పార్సల్ తీసుకొని ఇంటికి వెళ్లి పార్సిల్ తెరిచి చడాగా అందులో ఎలుక కనిపించిందని ఆ వ్యక్తి తనకు ఫిర్యాదు చేశాడని ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్ తెలిపారు.హొటల్ యజమానులు జాగ్రత్తగా ఉండాలని,హొటళ్లను ఆకస్మికంగా తనఖీలు చేస్తామని నిబంధనలు పాటించని హొటళ్లను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.





## ఉగ్రవాదాన్ని అంతమొందించాలి.

**-ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ డిమాండ్**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** జమ్మూ కాశ్మీర్ పహాల్గంలోని పర్యాటక ప్రదేశాన్ని తిలకించేందుకు వెళ్లిన యాత్రికులపై దాడి చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలని నాగర్ కర్నూల్ తాలూకా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివ,సీనియర్ ఫోటోగ్రాఫర్లు రమేష్,నేతాజీ గౌడ్,ప్రసాద్, శేఖర్,క పిలవాయి రాజు,బుషిపాగ శ్రీను,రాఘవులు,నాగరాజు అజయ్ దేవగౌడ్ కిషోర్ భురాన్,రంజిత్,



## స్నేహితుడి కుటుంబానికి చేయూత

**జగదేవపూర్: ఏప్రిల్27(ప్రజాజ్యోతి) :** స్నేహితుడి కుటుంబానికి ఆర్థికంగా పూర్వ విద్యార్థులు అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కుద్దుస్ అనే యువకుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు పూర్వ విద్యార్థులు ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తల కొంత డబ్బులను జమ చేసి కుద్దుస్ కూతురుపై రూ. 50 వేల రూపాయలను బ్యాంకులో డిపాజిట్ చేశారు. డిపాజిట్ చేసిన పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కూతురు పై చదువులకు డబ్బులను ఖర్చు చేసుకోవాలని ఆపద సమయంలో అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, పూర్వ విద్యార్థుల ప్రవీణ్, పరశురామ్, మల్లేశం, నాగరాజు, పప్పు, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, ఐలయ్య, ఆంజనేయులు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కలను సహకారం చేసిన ఘనత కెసిఆర్ ది


**రాయపోల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ**



**రాయపోల్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు విజయవంతం చేయడానికి కార్యకర్తలు తండోపతండలుగా తరలి వెళ్లడం జరుగుతుందని బీఆర్ఎస్ రాయపోల్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో 25 వ రజతోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఎల్కతుర్తి బయలుదేరే ముందు జెండా ఊపి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు బీఆర్ఎస్ అభిమానులు అందరికీ బీఆర్ఎస్ 25 వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో ఎల్కతుర్తి బహిరంగ సభకు తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ అన్నారు. బీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీక అన్నారు. ఎల్కతుర్తిలో జరిగే బహిరంగ సభ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడింది. ఆదాయం మందగించిందన్నారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఆ హామీలు మాత్రం అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు చేసేవరకు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు స్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రంగారెడ్డి, పరశురాములు, మురళీ గౌడ్, రాజు, ప్రకాష్, సాయిలు, విష్ణు, జీవన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్, అక్బర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక సమీక్ష రామసక్కని బాలల కథలు

**చిన్నకోడూర్, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** రామపక్కవి గాలిపటం బాలల కథలు అనే పుస్తకం చాలా బాగుంది .కథలు ఎంతో మంది పిల్లలకు మార్గదర్శనం చేసేలా ఉన్నాయి. ఈ పుస్తకంలో అన్ని మంచి కథలే ఉన్నాయి. కథలు అన్ని చదవాలనే ఆసక్తిని కలిగిస్తున్నాయి.పుస్తకం పేరులోనే మంచి ప్రేరణ కలిపిస్తుంది . " మొదటి అడుగు ' అనే కథలో రాజు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి మొదటి అడుగు పడింది . అలాగే అందరు విద్యార్థులు తమ లక్ష్యం నేరవేరడానికి మొదటి అడుగుతో ప్రారంభం అవుతుంది .కాని మనం అనుకున్న లక్ష్యం నేరవేరలేదు అనుకోకూడదు. అదే మొదటి అడుగు అనుకోవాలి అనే సందేశం ఈ కథ చెబుతుంది. ' తెగిన గాలిపటం ' అనే కథలో ఒక గాలిపటం గాలిలో ఎగురుతుంటే దానికి విలువ ఉంటుంది . కాని గాలిపటం తెగి దారి తప్పి ఎక్కడైన పడితే దానికి విలువ ఉండదు. అలాగే ఒక విద్యా విద్యార్థి పాఠశాలలోచదువుకుంటేనే విద్యార్థికి విలువ ఉంటుంది . కాని పాఠశాలకు వెళ్ళకుండా తిరుగుతే ఆ విద్యార్థికి విలువ ఉండదు అనే గొప్ప ప్రేరణ మనకు ఈ కథ ద్వారా కలుగుతుంది. ' మార్పు మంచిదే ' అనే కథలో తుమ్మ చెట్టు తప్పుగా అర్థం చేసుకుంటుంది .మామిడి చెట్టు తుమ్మచెట్టుకి ఎంతో నచ్చచెప్పింది కాని వినలేదు . కొన్ని రోజులకు తుమ్మచెట్టు తన తప్పును అర్థం చేసుకొని మామిడి చెట్టును క్షమాపణ అడుగుతుంది. విధంగా మార్పు మంచిదే కాని మార్పు చెడు మార్పు కాకూడదు అనే విషయం మనం గ్రహించవచ్చు. ' పులితో ఆటలా ' అనే కథలో నీలకంఠం చెడు దారిలో డబ్బు సంపాదిస్తే అది అనుభవించకుండానే పులికి ఆహారమయ్యాడు . అందుకే ఎప్పుడు చెడు దారిలో డబ్బు సంపాదించకూడదు . డబ్బుల కోసం ఏ చెడు పని చేయకూడదు అనే నీతిని .కథ తెలియచేస్తుంది. ' మెత్తని మోసం ' అనే కథలో ధర్మయ్య సహాయం అడిగిన గోపయ్యకు కాదనకుండా సహాయం చేస్తాడు .కాని గోపయ్య మోసం చేసాడు.గోపయ్యకి శిక్ష పడింది .అందుకే మనం ఎప్పుడు ఎవ్వరిని మోసం చేయకూడదు .చేస్తే మనం కూడా మోసపోతాము అని తెలుసుకుంటాము. ' ఆన్ లైన్ క్లాస్ ' అనే కథలో సెల్ ఫోన్ వాడద్దని చెప్పిన ఉపాధ్యాయుల చేతనే సెల్ఫోన్లో క్లాసులు చెప్పేలా చేసింది కరోనా : కరోనా కాలంలో మంచి విద్యార్థి ఎప్పుడు పాఠశాలలు ఓపెన్ అవుతాయి .అవి ఎదురుచూసారు.ఇలాంటి విద్యార్థులు చాలా గొప్పవారు అవుతారని




చెప్పేలా ఈ కథ ఉన్నది. ' గురువు చూపిన దారి ' అనే కథలో రాజు గురువు. చెప్పిన మాటలను గమనించి ఆ మాటలను రాజు మనసులో పెట్టుకొని రాత్రి ఎన్ని కష్టాలు వచ్చినా చదువును వదిలి పెట్టవద్దని ఆరోజు నిర్ణయించుకున్నాడు .కొన్ని సంవత్సరాల తరువాత రాజు ఉపాధ్యాయుడయ్యాడు.ఈ కథ కష్టం విలువ చెప్పింది. ముసలి నాన్న ' అనే కథలో రాము వాళ్ళ అమ్మ నాన్నలు.. ఇంట్లో నుంచి వారి తాత ను పంపించారు. కాని ముసలి నాన్నకి ఇంట్లో నుంచి పంపించిన వారిమీద కోపం లేదు . వారు అంటే ఇష్టం. కథ తాత మనవళ్ల అనుబంధం గురించి చక్కగా వివరిస్తుంది ఇంగిత జ్ఞానం ,చిన్న గుణపాఠం, సమయం విలువ,కుక్క విశ్వాసం,పాత సైకిలు లాంటి కథల్లో కూడా పిల్లలకు ఉపయోగపడే సందేశాలు చాలా ఉన్నాయి.ప్రతి కథ చదవాలని అనిపిస్తుంది. దుర్గమ్. భైతి . వ్రాసిన. రామసక్కని పుస్తకంలో మొత్తం ఇరవై కథలున్నాయి.పిల్లలు ఈ కథలను ఎంతో ఇష్టంగా చదువుతారు.వారికి కథలు వ్రాయాలనే ఆసక్తి పెరుగుతుంది. బాలలు,మీరు కూడా ఈ కథలను చదవండి మరియు ఓ మంచి కథను వ్రాయండి. ప్రతులకు : భైతి తార రామునిపట్ల గ్రామము చిన్న కోడూర్ మండల్. సిద్దిపేట జిల్లా -502267 సెల్ :9959007914 పేజీలు బీ64 వెల : 80 రు. ప్రచురణ :అక్షర సేద్యం ఫౌండేషన్ సమీక్ష వ్రాసినవారు : సారుగు శ్రీజ పదవ తరగతి జక్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిద్దిపేట జిల్లా..

# నేటి నుంచి భక్త మార్కండేయ స్వామి ప్రతిష్ఠోత్సవాలు

**రాయపోల్ మండల కేంద్రంలోని మూడు రోజులపాటు ఉత్సవాలు**

**దేవాలయం వద్ద ఏర్పాటు పూర్తి చేసిన పద్మశాలి సంఘం సభ్యులు**

**రాయపోల్ ఎప్రిల్ 27 ప్రజా జ్యోతి :** రాయపోల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ భక్త మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఉత్సవాలు నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామంలో పద్మశాలి సంఘం సభ్యులు నూతనంగా ఆలయం నిర్మించారు. ఆలయాన్ని రంగురంగులతో అలంకరించి. విద్యుత్ దీపాలతో ద్వేదీప్యమానంగా సర్వ సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేశారు. ఉత్సవాలు మొదటి రోజైనా సోమవారం ఉదయం గణపతి పూజ. పుణ్యవచనం .బుత్వికరణం. మాతృక పూజ. దేవత ఆహ్వానం. అఖండ దీపారాధన. వాస్తు యోగిని. నవగ్రహ క్షేత్రపాలక. అంకురారోపణ. సర్వతో భద్ర. మంటప పూజ. అగ్ని ప్రతిష్ట. జులాదివాసం. అవహిత దేవత పూజ. మంగళ హారతి. మంత్రపుష్పం. తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అదే రోజు సాయంత్రం . ద్వారా తోరణ పూజ. నిత్య హెూమం. మూల మంత్ర హెూమం. పూర్ణాహుతి. శిరాధివాసం. బలిహరణ. ఆరగింపు. తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రెండో రోజు మంగళవారం ఉదయం గణపతి పూజ. అవహిత దేవతల పూజలు. హెూమాలు. మూల మంత్ర హవనం. రుద్ర సుక్త. లక్ష్మి సుక్త. మాన్య సూక్త. హవనములు. ప్రసాద సంస్కారం. దాబ్యాధివాసం. శయ్యాది వసం. పుష్పాది వాసం. అవహేత పూజ. మంగళ హారతి. మంత్రపుష్పం. తీర్థ ప్రసాదం తదితర కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఉత్సవాలను చివరి రోజైన బుధవారం ఉదయం గణపతి పూజ. స్థాపిత దేవత పూజలు. మూలమంత్ర అవణములు. గర్త సంస్కారంలు.. 10 గంటలకు రోహిణ నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశమున యంత్ర ప్రతిష్ట. శ్రీ భక్త మార్కండేయ స్వామి మూర్తి ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. రాయపోల్ తో పాటు వివిధ గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్త మార్కండేయ స్వామి ప్రతిష్ట మహోత్సవాలను విజయవంతం చేయాలని రాయపోల్ గ్రామ పద్మశాలి సంఘం పిలుపునిచ్చింది. ఇప్పటికే గ్రామంలో ఆలయం వద్ద కన్నుల పండుగ పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మార్కండేయ స్వామి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.



